ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-09-2025, శుక్రవారం

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం



.భారత 15వ ఉపరాష్ట్రపతి గా సీపీ రాధాకృష్ణన్

.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.

.ఈ కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రులు,ముఖ్యమంత్రులు,మాజీ ప్రధానులు కూడా హాజరయ్యారు.

.ఎన్నికల్లో ప్రత్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

**న్యూఢిల్లీ,సెప్టెంబర్12:** గత కొన్ని నెలలుగా ప్రజా జీవితంలోనుంచి దూరంగా ఉన్న మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ దన్ఖడ్ మళ్లీ బహిరంగ వేదికపై కనిపించారు.కొత్త ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన హాజరుకావడం రాజకీయ వర్గాల్లోనే కాకుండా దేశ ప్రజల్లోనూ విశేష ఆసక్తిని రేకెత్తించింది. దన్ఖడ్ ప్రత్యక్షం కావడం అనుకోని పరిణామం కావడంతో,అక్కడున్న వారందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.జగదీప్ దన్ఖడ్ 2022లో ఉపరాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించి, తన స్పష్టమైన మాటతీరు,పార్లమెంట్‌లో సున్నితమైన అంశాలపై తీసుకున్న ధైర్య నిర్ణయాలతో ప్రత్యేక గుర్తింపు పొందారు.అయితే,జూలై 21, 2025న ఆయన ఆకస్మికంగా తన పదవికి రాజీనామా చేయడం అందరినీ అయోమయంలోకి నెట్టింది.రాజీనామా తర్వాత ఆయన బహిరంగంగా ఎక్కడా,కనిపించకపోవడంతో,వివిధ వర్గాల నుంచి ఊహాగానాలు మొదలయ్యాయి.జగదీప్ దన్ఖడ్ కనిపించకపోవడంపై పెద్ద ఎత్తున విమర్శలు విపక్ష పార్టీ ఆయన కనిపించకపోవడంపై పెద్ద ఎత్తున విమర్శలు చేసింది. దన్ఖడ్ ఎక్కడ ఉన్నారు? ఆయన ఆరోగ్యం బాగుందా? వంటి ప్రశ్నలు నిరంతరం లేవనెత్తింది. అంతేకాదు, కాంగ్రెస్ నేతలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు లేఖలు రాసి దన్ఖడ్ జాడచెప్పాలని కూడా డిమాండ్ చేశారు.ఈ పరిణామం వల్ల ఆయన గైర్హాజరు చర్చనీ యాంశమైంది. భారత 15వ ఉపరాష్ట్రపతి గా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం రోజు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రోడ్లు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉప రాష్ట్రపతులు జగదీప్ దన్ఖడ్, వెంకయ్య నాయుడు, మాజీ ప్రధానులు కూడా హాజరయ్యారు.ఎలాంటి బహిరంగ కార్యక్రమాల్లోనూ పాల్గొనకపోవడంతో ఈ సందర్భంగానే సీపీ రాధాకృష్ణన్‌కు శాలువా కప్పారు. అనంతరం >>2




# విషజ్వరాలతో విలవిల

**హైదరాబాద్,సెప్టెంబర్12:**డయేరియా,విష జ్వారాలతో ఎన్టిఆర్ జిల్లాలో ఇద్దరు మహిళలు మరణించారు. విజయవాడలో డయేరియా ప్రబలి ఒకరు మరణించారు, సుమారు 50 మంది వరకు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.విరోచనాలు,వాంతులతో బాధపడుతున్న విజయవాడ న్యూ రాజరాజేశ్వరి పేటకు చెందిన శ్రీరామ నాగమణి (61) ప్రభుత్వాస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ మరణించారు. అతిసార బారిన పడిన సుమారు 50 మంది వరకు విజయవాడ ప్రభుత్వాస్పత్రి, వివిధ అర్బన్ హెల్త్ సెంటర్లలో చికిత్స పొందుతున్నారు.కలెక్టర్ చర్యలు రాజరాజేశ్వరి పేటలో నమోదు ప్రబలుతున్న డయేరియా కేసుల నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ పలు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 41 మందికి చికిత్స అందిస్తున్నామని, అందరి పరిస్థితి నిలకడగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. చికిత్స తీసుకొని ఆరోగ్యం మెరుగుపడటంతో ఇప్పటి వరకు 22 మంది డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. ప్రత్యేక వైద్యాధికారులతో ఆర్ఆర్ పేటలో 24 గంటల పాటు సేవలు అందించే విధంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.తాగునీటి సరఫరా మరియు కంట్రోల్ రూమ్ ముందు జాగ్రత్తగా కుళాయి నీటి సరఫరా ఆపేసి 15 ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. డయేరియా కేసులపై కలెక్టర్ కార్యాలయంలో 91549 70454తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ప్రకటించారు.పరిస్థితి చక్కదిద్దేందుకు, సమన్వయానికి రెవెన్యూ,వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక బృందాలు ఆర్ఆర్ పేటలో ప్రతి ఇంటినీ పర్యవేక్షిస్తున్నాయన్నారు. >>2

# పార్టీ లో 60శాతం పదవులు కొత్తవారికే



**హైదరాబాద్,సెప్టెంబర్11:**హైదరాబాద్ : తన వెనుక ఎవరూ లేరని, ఉన్నది ప్రధాని నరేంద్రమోడీ మాత్రమేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ లో మాట్లాడారు.ఈ సందర్భంగా రాంచంద్రావు మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందన్నారు.తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి.కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీలను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు.ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు ఇస్తానని సిఎం రేవంత్ గొప్పలు చెప్పారు.పార్టీలో అసమానతలు లేవని అన్నారు.దావోస్కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు?అంటూ రాజాసింగ్ వ్యాఖ్యలకు పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. కొందరి కామెంట్స్ పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నాని, కార్యకర్తలకు. పార్టీ అన్యాయం చేయదని,60శాతం కొత్తవారికి,40శాతం పాతవారికి అవకాశం ఇవ్వాలని పార్టీలో నిబంధన ఉందని తెలిపారు. ప్రకారమే కమిటీ ఏర్పడిందని,అందరికీ అవకాశాలు వస్తాయని అన్నారు. పార్టీలో ఇంకా 600 పోస్టులు ఉన్నాయని తెలిపారు.కార్యకర్తలందరికీ న్యాయం చేస్తామని. పార్టీలో అసమానతలు లేవని అన్నారు. పనిచేసే వాళ్ళను కమిటీలో తీసుకున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం యూరియాతో బ్లాక్ మార్కెట్ చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో కృత్రిమ కొరత ఏర్పడటా నికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. హైడ్రా కూల్చివేతలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తలాబ్ కట్టాకి వెళ్ళి హైడ్రా సర్వే చేసిందా? అక్కడికి వెళ్లగలరా? అని ప్రశ్నించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా దిగజారిపోతుందన్నారు.ఇండియా ఆలయెన్స్ ఏం జరిగిందో అందరూ చూశారని చెప్పారు. మోడీ, ఐక్యత కొరవడిందని అన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో అమిత్ షాలతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఖర్గే మాట్లాడుతున్నారని. ఎమర్జెన్సీ కన్నా ప్రమాదం ఏముంటుంది ఖర్గే చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖను కాంట్రాక్టు వ్యవస్థతో నడిపించడం దురదృష్టకరమని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల తర్వాత అన్ని రంగాల్లో విఫలమైంది.ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 హామీలు,100 రోజుల్లో నెరవేర్చే వాగ్దానాలు 22 నెలల్లో నెరవేరలేదన్నారు.తెలంగాణ ఆర్థిక,పరిపాలనా పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. రోజురోజుకు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా దిగజారిపోతుందన్నారు.సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనకు వెళ్లి రాష్ట్రానికి రూ.70 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని,మలేషియా, సింగపూర్ >>2

# దేశానికి సీడ్ హబ్ గా తెలంగాణ



**హైదరాబాద్,సెప్టెంబర్11:** భారతదేశపు సీడ్ హబ్ గా తెలంగాణ మారిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. హైదరాబాద్లో నిర్వహించిన ఇండియాఆఫ్రికా సీడ్ సమ్మిట్ 2025 లో మాట్లాడుతూ దేశ అవసరాల్లో 60 శాతం విత్తనాన్ని తెలంగాణ నుంచే సరఫరా చేయడమే కాకుండా,20కి పైగా దేశాలకుఎగుమతి చేస్తున్నామని చెప్పారు.వెయ్యికి పైగా విత్తన కంపెనీలు,ఆధునిక పరిశోధన, ప్రాసెసింగ్, నిల్వ సదుపాయాలతో పాటు కఠినమైన నాణ్యతా ప్రమాణాలు పాటించడంవల్ల తెలంగాణ విత్తనాలకు గ్లోబల్ గుర్తింపు లభించిందనిఅన్నారు. అలాగే రాష్ట్రంలోఅమలు చేస్తున్న రైతుభరోసాతో పాటు. రైతుల ఖాతాలో నేరుగా సబ్సిడీ జమ చేయడం ద్వారా వారుతమకు నచ్చిన నాణ్యమైన విత్తనాన్ని కొనుగోలు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామని వెల్లడించారు.ఈ వేదిక ఒక వారధిగా నిలుస్తుందన్నారు.ఈ విధానం ద్వారా పారదర్శకత పెరిగి, రైతును శక్తివంతంగా మార్చడానికి దోహదం చేస్తుందని తెలిపారు.ఆఫ్రికా దేశాలు కూడా ఇలాంటి విధానాన్ని పరిగణనలోకి తీసుకుంటే,నాణ్యమైన విత్తనాల వినియోగం పెరిగిఉత్పాదకత,ఆహార భద్రత గణనీయంగా మెరుగుపడుతుందని సూచించారు.ఇటువంటి సమ్మిట్ భారత్‌ఆఫ్రికా దేశాలమధ్య వ్యవసాయరంగంలో సంబంధాలను బలోపేతం చేసే వేదికగా ఈ సమ్మిట్ నిలుస్తోందని పేర్కొన్నారు.కేవలం వాణిజ్యంపైకాకుండా,సీడ్ డిప్లొమసీ ద్వారా విశ్వాసాన్ని పెంపొందించడం, శాస్త్రపరిజ్ఞానం పంచుకోవడం, సుస్థిరమైన వ్యవసాయంనకు భవిష్యత్తులో పరస్పరంకలిసి పనిచేయడంకోసం ఈవేదిక ఒక వారధిగా నిలుస్తుందన్నారు.ఈకార్యక్రమంలో ఇండియన్ చాంబర్ ఆఫ్ ఫుడ్అండ్ అగ్రికల్చర్,ఆఫ్రికన్ సీడ్‌ట్రేడ్ అసోసియేషన్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## బంగారం, వెండి ధరలు ఎగబాకాయి సెప్టెంబర్ 12, శుక్రవారం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్12:**అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్ కట్ చేస్తుందన్న అంచనాల నేపథ్యంలో బంగారం,వెండి ధరలు భారీగా పెరిగాయి.శ్రీలో శుక్రవారం ఉదయం బంగారంధరలుపెరిగి,వెండి (12/09/2025)కొత్త రికార్డును నమోదు చేసింది.అక్టోబర్ గోల్డ్ ఫ్యూచర్స్0.46 పెరిగి 10 గ్రాములకు1,09,485 వద్ద ట్రేడ్ కాగా, డిసెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ 0.91పెరిగి కిలోకు1,28,095 చేరింది.గతంలో గోల్డ్ 1,09,840,సిల్వర్1,28,533రికార్డు స్థాయిలను తాకాయి.నిపుణుల అంచనా ప్రకారం,ఆర్థిక పరిస్థితులు బలహీనపడుతుండటంతో కనీసం మూడు రేట్‌కట్స్ వచ్చే అవకాశం ఉంది.దీని ప్రభావంతో ఫిక్స్‌డ్ డిపాజిట్లు,బాండ్లపైలాభాలు తగ్గుతాయి.ఫలితంగా బంగారం పెట్టుబడిగామరింత ఆకర్షణీయంగా మారుతుంది.2025 చివరినాటికి శ్రీలోబంగారం ధరలు10గ్రాములకు 1,15,000 వరకు పెరగవచ్చని, వెండి ధరలు సుమారు1,26,000 వద్ద కొనుగోలు చేస్తే లాభం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. భారతమార్కెట్లోనూ బంగారం ధరలు గణనీయమైన స్థాయిలోనే ఉన్నాయి.రాబోయే పండుగ సీజన్‌లో బంగారం,వెండి ఆభరణాల కొనుగోలు పెరుగుతుందని,ధరలు మరింత ఎగబాకేఅవకాశంఉందని అంచనా.ప్రస్తుతం 24క్యారెట్‌మరియు 22 క్యారెట్ బంగారం ధరలు 1 లక్షకు మించి ఉండటంతో వినియోగదారులు కొనుగోళ్లలో ఇబ్బందులు పడుతున్నారు.24 క్యారెట్‌బంగారం ప్రధానంగా ఇన్వెస్ట్‌మెంట్ కోసం వాడతారు.22 క్యారెట్,18 క్యారెట్ బంగారం ప్రధానంగా ఆభరణాల తయారీలో వాడతారు.ఈరోజు భారతదేశంలో బంగారం ధరలు(సెప్టెంబర్12,2025)24 క్యారెట్ గోల్డ్ రేట్ (/గ్రామ్): 11,128 22 క్యారెట్ గోల్డ్ రేట్ (/గ్రామ్):10,200,18 క్యారెట్ గోల్డ్ రేట్ (/గ్రామ్):8,346

## లక్నోలోని కాకోరిలో ఘోర రోడ్డు ప్రమాదం




ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలోని కాకోరిలో ఒక వంతెనపై నుంచి బస్సు గుంటలోకి పడిపోయిన ఘటనలో ఐదుగురు మరణించారు.ఈదుర్ఘటనలో మరికొంతమంది గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు,అగ్నిమాపక దళం అక్కడికి చేరుకొని సహాయక చర్యలుచేపట్టాయి. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని >>2

# నేపాల్‌లో తాత్కాలిక ప్రధాని ఎంపికపై గందరగోళం

**నేపాల్,సెప్టెంబర్12:**నేపాల్‌లో రాజకీయసంక్షోభం మరింత ముదురుతోంది.తాత్కాలిక ప్రధాని ఎంపికపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో గురువారం(అక్టోబర్11) అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ మరియు జెన్‌జెడ్ ప్రతినిధుల మధ్యజరిగిన చర్చలు విఫలమయ్యాయి.ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రజలనుశాంతిగా ఉండాలని, రాజ్యాంగ పద్ధతిలోనే పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు.కొత్త ప్రధాని ఎవరన్న విషయంలో ఏకాభిప్రాయం కుదరడం లేదు.జెన్‌జెడ్ నేతలు రెండు వర్గాలుగా విడిపోయి ఒకరినొకరు వ్యతిరేకిస్తున్నారు. ఎవరికి వాళ్లే తమను ప్రధానిగా ప్రకటించుకోవడంతో రాజకీయ అస్థిరత పెరిగింది.ఈక్రమంలో తాత్కాలిక ప్రధానిగా కుల్మాన్‌ఘీషింగ్ పేరువినిపిస్తోంది. ఖాట్మండులో కర్ఫ్యూ కొనసాగింపు గత మూడు



రోజులుగా నేపాల్‌లో ఉద్రిక్తతకొనసాగుతోంది.పరిస్థితిని అదుపు చేయడానికి ప్రభుత్వం ఖాట్మండుతోపాటుపలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించింది.సైన్యం వీధుల్లో పహారా కాస్తూ శాంతి >>2

# కొత్తగా 2 వేల మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులు

**హైదరాబాద్,సెప్టెంబర్12:** పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను పరిగణలోకి తీసుకుని అందుకు అనుగుణంగా ఉత్పత్తి చేసేందుకు కొత్త థర్మల్ తో పాటు, ప్రత్యమ్నాయ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా పవన విద్యుత్ ప్రాజెక్టులను కొత్తగా ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది.దేశ వ్యాప్తంగా 2,000 మెగావాట్ల అంతర్రాష్ట్ర ప్రసార వ్యవస్థ (ఐఎస్ఎస్)తో అనుసంధానించబడిన పవన విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో పవన విద్యుత్ ప్రాజెక్టుల ఇంజనీరింగ్, సేకరణ నిర్మాణం (ఇపిసి) నిమిత్తం తాజాగా టెండర్లను ఆహ్వానించింది. ఈ బిడ్లను ఈ నెల 16 లోపు సమర్పించాలి. అదే తేదీన బిడ్లు తెరుస్తుంది. పరీక్ష తదితర అంశాలను కూడా పరిగణలోకి ఇక దీనికి సంబంధించి అర్హలను టెండర్లలో పేర్కొంది. బిడ్డర్లు 100 మెగావాట్ల నుండి 2,000 మెగావాట్ల వరకు సామర్థ్యాలకు కోట్ చేయవచ్చు. దేశంలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటివనరులు ఉన్న రాష్ట్రాల్లో ఈ ప్రాజెక్టులను ప్లాన్ చేసేందుకు ప్రాధాన్యతనిస్తోంది. పవన్ శక్తి ఉత్పత్తి సామర్థం,ఐఎస్ఎస్ గ్రిడ్ నెట్వర్క్ సామీప్యత ఆధారంగా తుది స్థానాలను గుర్తిస్తుంది.వీటి పని పరిధిలో సౌర ప్రాజెక్టుల రూపకల్పన, ఇంజనీరింగ్, మైక్రోసిటింగ్, తయారీ,సరఫరా,నిర్మాణం,పరీక్ష తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటుంది. ఎంపిక చేయబడిన బిడ్డర్లు విండ్ టర్బైన్ జనరేటర్లు (డబ్ల్యూటిజి), యూనిట్ సబ్‌స్టేషన్లు, సూపర్వైజరీ కంట్రోల్, డేటా అక్విజిషన్ సిస్టమ్లను అందించడం వంటి వాటిని ఉంటుంది.సివిల్ పనులను కూడా పూర్తి చేయాల్సి ఉంటుందని ఇన్స్టాల్ చేయాల్సి అంతేకాకుండా అంతర్గత రోడ్లు, ఆఫీసు కమ్ కంట్రోల్ భవనాలు, పూలింగ్ సబ్ స్టేషన్లు, స్టోరేజ్ షెడ్లు, శాశ్వత నీటి సరఫరా వ్యవస్థలు,అప్రోచ్ రోడ్లు వంటి సివిల్ పనులను కూడా పూర్తి చేయాల్సి ఉంటుందని>>2





# గొర్రెల స్కాంలో విచారణ వేగవంతం

**హైదరాబాద్,సెప్టెంబర్12:** గొర్రెలే లేవు కానీ కొనుగోలు చేసినట్లు రికార్డులు అమాయకులను వంచించి వేల కోట్ల రూపాయాలను అప్పన్నంగా దోచుకున్న కేసును ఏసిబి మరింత వేగవంతం చేసింది. పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులు ఇప్పటికే ఆరెస్టు కాగా అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్టిపైన సైతం కేసు నమోదు అయ్యింది. గొర్రెల స్కామ్లో ఈడీ నోటీసులిచ్చిన విచారణకురాకుంటే సీరియస్ గా తీసుకుంది.అయితే గొర్రెల స్కామ్ కేసులో మరో పక్కనోటీసులందుకున్న బాధితులందరూ విచారణకు రావాల్సిందే అంటూ తాజాగా బాధితులకు ఈడీ నోటీసులు ఇచ్చింది.ఈనెల 15న విచారణకు హాజరవ్వాలని నోటీసుల్లో ఆదేశించింది.అయితే గొర్రెల స్కామ్ కేసులో మరో పక్క ఏసీబీ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది.ఏసీబీ విచారణ ఆధారంగానే ఈడీ సైతం దర్యాప్తును లోతుగా చేస్తుంది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు రూ.2 కోట్లు ఎగవేసిన బ్రోకర్లు ప్రభుత్వ పథకం నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.అధికారులు సైతం చేతులు కలిపివారితో అధికారులు సైతం చేతులు కలిపి కోట్ల రూపాయలు పక్కదారి పట్టించారని ఏసీబీ ఆరోపిస్తోంది. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు రికార్డులు తయారీ చేశారని.వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఏసీబీ స్పష్టంగా చెబుతోంది. స్కాంలో పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులు ఇప్పటికే అరెస్టు చేశారు.తాజాగా బాధితులకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలవడంతో ఈ కేసు వ్యవహారం కొలిక్కివచ్చే అవకాశం ఉంది.గొర్రెల కుంభకోణం కేసులో ఈడీ విచారణను వేగవంతం చేసింది. ఈ స్కాం విలువ సుమారు రూ.700 కోట్ల వరకూ ఉంటుందని అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకులు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారులు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు.

## విషజ్వరాలతో విలవిల

>>బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. తాగునీరు, ఆహార నమూనాలను పరీక్షలకు పంపామని, ముందు జాగ్రత్తగా న్యూ రాజరాజేశ్వరి పేటలో కుళాయి నీటి సరఫరాను ఆపేసి ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. మహిళ మృతికి, అతిసార ఘటనకూ ఎటువంటి సంబంధంలేదన్నారు. నందిగామ పట్టణంలో విష జ్వరంతో సముద్రాల మహి (22) అనే మహిళ మృతిచెందారు. రెండు రోజుల క్రితం మంగళగిరి ఎయిమ్స్ లో చేరిన ఆమె అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.

## కొత్తగా 2 వేల మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులు

>>నిబంధనల్లో స్పష్టం చేసింది. అంతర్గత హైటెన్షన్ ఓవర్ హెడ్ లైన్లు, మీటరింగ్ స్టేషన్లు, అవసరమైన స్విచ్ గేర్ లతో అదనపు హైవోల్టేజ్ సబ్‌స్టేషన్లు,ఐఎస్ఐఎస్ గ్రిడ్ సబ్ స్టేషన్ వరకు బాహ్య ఓవర్ హెడ్ లైన్ల అభివృద్ధితో సహా విద్యుత్ పనులను కూడా పని పరిధిలో ఉంటుంది.పవన్ విద్యుత్ ప్రాజెక్టులను సమీపంలోని ఐఎస్ టిఎస్ సబ్ స్టేషన్ కు అనుసంధానించాలి.బే ఎక్స్ టెన్షన్ లేదా గ్రిడ్ సబ్‌స్టేషన్లో అదనపు సౌకర్యాలకు నిబంధనలు ఉండాలి. పవన్ విద్యుత్ కేంద్రాలు కనీసం 35 శాతం సామర్థ్య వినియోగ లక్ష్యాన్ని సాధించాలని టెండర్లలో పేర్కొంది.

## పార్టీ లో 60శాతం పదవులు కొత్తవారికే

>> పర్యటనలకువెళ్లి రూ.10వేలకోట్ల పెట్టుబడులు తీసుకొస్తామన్నారు. నిధులు, నియామకాలు సక్రమంగా నిర్వహించలేదు మరి ఆ పెట్టుబడులు ఏమైనట్లు? స్పష్టత లేదు.వాస్తవానికి కాంగ్రెస్ నాయకులు విదేశీ పర్యటనల ప్రయాణ, ఫ్లైట్ ఖర్చులు వృథా చేశారు తప్పితే.తెలంగాణకు ఒరగబెట్టింది గుడ్డిసున్నా అన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకుఏ ఒక్కప్రాజెక్టు కూడా సక్రమంగా,జిహెచ్ ఎంసీ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 10వస్థానంలో ఉంది.రోడ్ సేఫ్టీ తెలంగాణ 8వ స్థానంలో, మరణాల్లో ప్రారంభించలేదు.పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వ్యవస్థ,భద్రతాచర్యల్లో విఫలమైంది.కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైపోయింది.అడ్మినిస్ట్రేషన్ పెరాలసిస్ తెలంగాణలో కొనసాగుతోంది. నీళ్లు, నిధులు, నియామకాలు సక్రమంగా నిర్వహించలేదు. దేశ డిపార్ట్మెంట్ కూడా సమర్థవంతంగా పనిచేయడం లేదు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెబుతారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కేంద్రం మెదలు వంచుతామని విమర్శలు చేస్తున్నారు.పరీక్షల్లో పరీక్షా ప్రక్రియలో గందరగోళాలు అసలు కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను, మోసాన్ని ప్రజల గ్రహించారు. వాస్తవ పరిస్థితులను గుర్తు చేసుకుని కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధిచెబుతారు. గ్రూప్1 పోస్టుల భర్తీకి టిజిపిఎస్సి నిర్వహించిన మెయిన్స్ పరీక్షల్లో పరీక్షా ప్రక్రియలో గందరగోళాలు, నిర్వహణలో లెక్కలేనన్ని అవకతవకలు జరిగాయని హైకోర్టు తేల్చిందన్నారు. రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవస్థలో లోపాలు బయటకు వచ్చాయి. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకాశితం చేసి, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ, ఇప్పటివరకు ఒక్క పరీక్షను కూడా సరిగ్గా నిర్వహించలేకపోయారు.కేవలం మూడు బ్యారేజీలపైన మాత్రమే విచారణ ఇది వారి అసమర్థతను చూపుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కేసుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఘోష్ కమిటీని ఏర్పాటు చేసినా,మేడిగడ్డ,సుందిళ్ల,అన్నారం బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవినీతి అంశాలను మాత్రమే సిబిఐ విచారణకు అప్పగించారు.క్వాలిటీ,అవినీతి, మెయింటెనెన్స్ విషయంలో కేవలం కొన్ని బ్యారేజీల పరిమితమైన పరిశీలన కాకుండా,మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలు,అవినీతిపై సిబిఐ పూర్తి విచారణ జరగాలి. కాంగ్రెస్ పార్టీ కేవలం మూడు బ్యారేజీలపైన మాత్రమే విచారణకు ఆమోదించింది.అందువల్ల కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిన అన్ని అంశాలపై సిబిఐ విచారణకు కోరాలి.అధ్యక్షుడు కప్పర ప్రసాద్ తో పాటు తెలంగాణలో కృత్రిమంగా యూరియా కొరత సృష్టిస్తున్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం,వ్యవసాయ శాఖ వైఫల్యం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రాష్ట్రంలో యూరియా కొరత లేదని చెబుతున్నారు. నిజానికి తెలంగాణకు కేంద్రం కావాల్సినంత యూరియాను అందించింది.కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూరియాను దాస్తూ, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బ్లాక్ మార్కెటింగ్ కారణంగా రైతులకు సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు.ద ప్రెస్ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేపాల్‌లో తాత్కాలిక ప్రధాని ఎంపికపై గందరగోళం

>> కాపాడుతోంది.రాజకీయ అస్థిరత ప్రభావం సరిహద్దులకూ చేరింది.ఇండోనేపాల్ సరిహద్దుల్లో హైఅలర్ట్ కొనసాగుతోంది. నేపాల్ జైళ్ల నుంచి పారిపోయిన ఖైదీలు భారత్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారని సమాచారం. ఈ కారణంగా సరిహద్దు భద్రతను మరింత కఠినతరం చేశారు.ప్రజల ఆందోళన పెరుగుతోంది.ప్రధాని ఎంపికలో స్పష్టత లేకపోవడంతో సాధారణ ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. రోజువారీ జీవన విధానంపై ప్రభావం పడుతోంది.దుకాణాలు,వ్యాపారాలు మూతపడగా, రవాణా సర్వీసులు కూడా తీవ్ర అంతరాయం ఎదుర్కొంటున్నాయి.ఇదిలా ఉంటే, నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ఆలయంలో ఈ నెల 22 నుంచి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆలయ అధికారులు వివరాలు వెల్లడించారు.వచ్చే నెల రెండు వరకు కొనసాగే ఈ ఉత్సవాలలో ప్రతిరోజు భ్రమరాంబాదేవికి నవదుర్గల అలంకారం,అలాగే స్వామి అమ్మవార్లకు వాహన సేవలు నిర్వహించనున్నారని తెలిపారు.ఉత్సవాల ప్రత్యేకత శరన్నవరాత్రి సందర్భంగా ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పూజలు,హోమాలు జరుగుతాయి.భక్తుల రాక భారీగా ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఉత్సవాల విజయవంతం కోసం ఇప్పటికే ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి.నేపాల్‌లో రాజకీయ సంక్షోభం కొనసాగుతూనే ఉంది.తాత్కాలిక ప్రధానిపై ఇంకా ఏకాభిప్రాయం రాకపోవడంతో పరిస్థితి గందరగోళంగా మారింది.మరోవైపు శ్రీశైలం ఆలయంలో దసరా ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం కలిగించనున్నాయి.ఒకవైపు రాజకీయ అల్లకల్లోలం, మరోవైపు భక్తి వాతావరణం – రెండు విభిన్న దృశ్యాలు ఒకేసారి కనిపిస్తున్నాయి.

## లక్నోలోని కాకోరిలో ఘోర రోడ్డు ప్రమాదం

>>ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.సహాయక చర్యలు వేగవంతం చేయాలని సీఎం ఆదేశాలుఈ దుర్ఘటన గురించి సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన వెంటనే ఈ ఘటనపై ఆరా తీశారు.సహాయక చర్యలను వేగవంతం చేయాలని,గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.స్థానిక పోలీసులు,మలిహాబాద్ పోలీసులు,అగ్నిమాపక దళం సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొని బాధితులకు అండగా నిలిచాయి.ప్రమాదానికి గల కారణాలు ఈ ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.బస్సు అదుపు తప్పి గుంటలోకి పడిపోయిందని ప్రాథమిక సమాచారం. వంతెనపై సరైన భద్రతా చర్యలు లేకపోవడం,డ్రైవర్ నిర్లక్ష్యం వంటి అంశాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.ఈ ఘటనపై మరింత పూర్తి సమాచారం త్వరలో వెలువడే అవకాశం ఉంది.

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం

>>2 శుభాకాంక్షలు తెలిపి అందరిదృష్టిని ఆకర్షించారు.తన పదవీకాలం మధ్యలోనే ధన్ఖడ్ అకస్మాత్తుగా రాజీనామా చేయడం అప్పట్లో అనేక ప్రశ్నలకు దారి తీసింది.ఆ తర్వాత ఆయన ఎలాంటి బహిరంగ కార్యక్రమాల్లోనూ పాల్గొనకపోవడంతో విపక్షాలు పెద్ద ఎత్తున నిరసనలు చేశాయి.అయినా సర్కారు స్పందించలేదు. కానీ సుదీర్ఘ విరామం తర్వాత ఆయన ఇలా తన వారసుడి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావడం గమనార్హం.సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించారుఉపరాష్ట్రపతి ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించారు.ఈనెల 9వ తేదీన జరిగిన ఎన్నికల్లో ప్రత్యర్థి జస్టిస్‌బి సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం రోజు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు.దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్‌గవర్నర్ ఆచార్య దేవవ్రత్కు అప్పగించారు.

## లారీ ఎల్లిసన్ ఎలోన్ మస్క్ స్థానాన్ని కోల్పోయారు



ప్రపంచంలో కొత్తకుబేరుడు ఎలోన్‌మస్క్ స్థానాన్నికోల్పోయారు,నంబర్ వన్ స్థానం 81 ఏళ్ళ లారీ ఎల్లిసన్‌కు ప్రపంచ ధనవంతుడు ఎలోన్ మస్క్.ఇది నిన్నటి వరకు నిజమై ఉంది.కానీ ఇప్పుడు ఈ స్థానాన్ని 81 ఏళ్ళ లారీ ఎల్లిసన్ సొంతం చేసుకున్నారు.లారీ ఎల్లిసన్ నికర విలువ 393 బిలియన్ ఉండగా, ఎలోన్ మస్క్ నికర విలువ 385 బిలియన్‌గా ఉంది.ఎక్స్ షేర్ తగ్గడంతో,టెక్‌దిగ్గజం ఒరాకిల్ కార్పొరేషన్ షేర్లు భారీగా పెరిగాయి.ఫలితంగా ఎలోన్‌మస్క్ ప్రపంచ కుబేరుడి కిరీటాన్ని కోల్పోయారు. దాదాపు 101 బిలియన్ సంపద తేడాతో లారీ ఎల్లిసన్ ఎలోన్ మస్క్ ను తోసి నంబర్ వన్ స్థానంలో నిలిచారు.ఈ మార్పు ఒక్కరోజులోనే జరిగింది,ఇది విశేషం.ఎన్నో ఏళ్ళుగామస్క్‌స్థానం స్థిరంగా ఉండగా,ఒక్క రోజులోనే కిందకుదిగారు. ఒరాకిల్ పెరుగుదల,టెస్లా తగ్గుదల లారీ ఎల్లిసన్,టెక్ దిగ్గజం ఒరాకిల్ కార్పొరేషన్ వ్యవస్థాపకుడు,ప్రస్తుతం ఒరాకిల్ ఛైర్మన్ మరియు చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా ఉన్నారు.కంపెనీ త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన సందర్భంలో,అతని సంపదలో భారీపెరుగుదల కనిపించింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం,ఈ ఆకస్మిక జంప్ కారణంగా,న్యూయార్క్‌లో ఉదయం 10:10 గంటలకు ఎల్లిసన్ సంపద 393 బిలియన్లకుచేరింది.తద్వారా,ఎల్లిసన్‌ఎలోన్ మస్క్‌ను అధిగమించి ప్రపంచ నంబర్ 1 ధనవంతుడు అయ్యారు. ఎలోన్ మస్క్ నికర విలువ 385 బిలియన్లుగా నమోదైంది.బ్లూమ్‌బెర్గ్ ప్రకారం, ఒకే రోజులో సంపదలో ఇది అత్యంత పెద్ద జంప్.ఒరాకిల్ కంపెనీ పెర్ఫార్మెన్స్ ఈ ఏడాది గణనీయంగా పెరిగింది. కంపెనీ స్టాక్స్ 45 పైగా పెరిగాయి. మంగళవారం స్టాక్241.63వద్దముగిసింది,బుధవారం 319.19 వద్దపెరిగింది,చివరికి 345.72 వద్ద ముగిసింది.మరోవైపు, గత కొన్ని రోజులుగా టెస్లా షేర్లు పడిపోవడంతో ఎలోన్ మస్క్ నికర విలువ తగ్గింది.ఇదే కారణంగా, ఎలోన్ మస్క్ నంబర్ వన్ స్థానాన్ని కోల్పోయారు.

# సుదీర్ఘ ప్రయోజనాల కోసమే నా నిర్ణయాలు



**హైదరాబాద్,సెప్టెంబర్10:**హోసూరులో జరిగిన పెట్టుబడిదారుల సదస్సు వేదికగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పలు కీలక నిర్ణయాలను ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నేను తీసుకునే ప్రతి నిర్ణయం తాత్కాలిక ఫలితాల కోసం కాదు, తరతరాలకు మేలు చేసేలా ఉంటుంది. నా నిర్ణయాలు "మ్యాన్ ఆఫ్ స్టీల్ లాంటి దృఢ నిశ్చయంతో ఉంటాయి" అని పేర్కొన్నారు.హోసూరులో అంతర్జాతీయ విమానాశ్రయం క్రమంగా పారిశ్రామిక రంగంలో ముందంజలో ఉన్న కృష్ణగిరి జిల్లాలోని హోసూరులో 2,000 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు స్టాలిన్ ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయంగా మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో కూడా వ్యాపార, వాణిజ్య అవకాశాలు పెరిగి పెట్టుబడిదారులను మరింత ఆకర్షించే అవకాశం ఉందని తెలిపారు భారీ పెట్టుబడుల ఒప్పందాలు. ఈ సదస్సు వేదికగా రాష్ట్ర ప్రభుత్వం 92 కంపెనీలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.24,307 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఈ పెట్టుబడుల ఫలితంగా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సుమారు 49,353 మందికి ఉద్యోగ అవకాశాలు కలిగే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. పారిశ్రామిక, వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో 53 సంస్థలతో రూ.23,303 కోట్లకు, అలాగే ఎంఎస్ఎంఈ విభాగం ద్వారా 39 సంస్థలతో రూ.1,003.85 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి.ఐటీ పార్క్ మరియు కొత్త పథకాలు హోసూరులో 5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.400 కోట్ల వ్యయంతో ఆధునాతన ఐటీ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ ప్రాజెక్టు హోసూరును భవిష్యత్తులో ఐటీ హబ్‌గా మార్చే దిశగా కీలకపాత్ర పోషించనుంది. అంతేకాకుండా రూ.1,600 కోట్లతో నాలుగు కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, వాటి ద్వారా సుమారు 8,000 మందికి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు.అంతర్జాతీయ పెట్టుబడులుజర్మనీ, ఇంగ్లండ్ పర్యటనల సమయంలో రూ.15,516 కోట్ల పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించామని స్టాలిన్ తెలిపారు. ఈ ఉత్సాహాన్ని కొనసాగించేందుకే హోసూరులో పెట్టుబడిదారుల సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయనపేర్కొన్నారు.హోసూరులో మార్పు గతంలో ఒక చిన్న పట్టణంగా ఉన్న హోసూరు, నేడు పారిశ్రామిక రంగంలో దేశ విదేశీ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించే స్థాయికి చేరిందని స్టాలిన్ గర్వంగా తెలిపారు. తమ నాలుగన్నరేళ్ల పాలనలో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 77 ఇప్పటికే కార్యరూపం దాల్చాయని, ఇది ప్రభుత్వ పనితీరులో పారదర్శకతకు, పెట్టుబడిదారుల నమ్మకానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యత




**తిరుమల,సెప్టెంబర్12:**బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్నిరకాల సౌకర్యాలు విస్తృతంగా కల్పించాలని, ఎప్పటికప్పుడు అవసరమైన సేవలు అందించాలని అనిల్కుమార్ సింఘాల్ అధికారులకు నిర్దేశం చేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో మాఢవీధుల్లో పారిశుధ్యానికి అధికప్రాధాన్యతనిస్తున్నామని,ఇందుకు అవసర మైనసిబ్బందిని అదనంగాడి ప్యూటేషన్ పైనియమించుకోవాలని సూచించారు.సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు,అధికారుల సేవలపై గురువారంరాత్రి తిరుమల అన్నమయ్య భవనంలో అత్యవసర సమావేశం నిర్వహించారు.అధికారుల సమీక్ష సమావేశం టిటిడి అదనపు ఇఒచిరు మామిళ్ళ వెంకయ్యచౌదరి,సివిఎసి మురళీకృష్ణ,సిఇసత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిఎపి ఫణికుమార్నాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారిరవితో కలసి ఇఒసింఘాల్ సమీక్షనిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మేరకు తిరుమలలో పార్కింగ్ సౌకర్యం కల్పించాలన్నారు.భక్తుల రద్దీకి అనుగుణంగా తిరుపతిలోనూ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు గ్యాలరీల్లోని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నప్రసాదాలు పంపిణీచేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ఉండాలన్నారు.సెప్టెంబర్ 24వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమలకు వస్తున్నారని, ఏర్పాట్లు మరింత పటిష్టంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.



## శ్రీకాళహస్తి ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్12:**రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో శానిటరీ నిర్వహణ టెండర్లపై దేవాదాయ శాఖ తీసుకున్న నిర్ణయంపై మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు తీవ్ర విమర్శలు చేశారు. ఈ నిర్ణయం వల్ల భక్తులు సమర్పించిన కానుకలు హారతి కర్పూరంలా కరిగిపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోనే ఈ కొత్త నిర్ణయం వల్ల సుమారు రూ.10కోట్ల నష్టం జరుగుతుందని ఆయన ఆరోపించారు.టెండర్ల రద్దుపై ఆరోపణలు శ్రీనివాసులు మాట్లాడుతూ,ప్రస్తుతం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శానిటరీ కాంట్రాక్ట్ నిర్వహిస్తున్న యశ్వంత్ ఎంటర్‌ప్రైజెస్ ఒప్పంద కాలం ఇంకా ఏడాది ఉన్నప్పటికీ,దానిని రద్దు చేసి కొత్తగా టెండర్లు నిర్వహించడం దారుణమని అన్నారు. పాత కాంట్రాక్టర్ నెలకు రూ.36.99 లక్షలకు ఈ పనులు చేస్తుండగా, కొత్తగా"పద్మావతి ఎంటర్‌ప్రైజెస్‌కు నెలకు రూ.76.66 లక్షలకు టెండర్ అప్పగించారని ఆరోపించారు.దీనితో పాటు 18 శాతం జీఎస్టీని కూడా చెల్లించడానికి నిర్ణయం తీసుకున్నారని, ఇది పాత టెండర్ కంటే నెలకు రూ.40 లక్షలు అదనమని తెలిపారు. ఈ లెక్కన ఏడాదికి రూ.4.8 కోట్లు అదనపు భారం పడుతుందని,రెండేళ్లలో ఈ మొత్తం రూ.10 కోట్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.ఇది భక్తులు సమర్పిస్తున్న హుండీ కానుకలకు ఎసరు పెట్టడమేనని విమర్శించారు.

## గోపాల్ - సమగ్ర ఇంధన సామర్థం చారిత్రక బాధ్యత



**హైదరాబాద్,సెప్టెంబర్12:** సమగ్ర ఇంధన సామర్థం చారిత్రక బాధ్యత అని తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ ఎంజి గోపాల్ అన్నారు.దేశంలో నానాటికి పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించడంలో భాగంగా ఇందనసమర్థవంతమైన సాంకేతికతలను వినియోగించేందుకు అన్ని ప్రభుత్వాలు సమగ్ర వ్యూహాన్ని అనుసరించాలన్నారు.ఇంధన సామర్థ్య చర్యల అమలుపై గురువారం విద్యుత్ రంగ ప్రముఖులు ఆయనతో భేటీ అయ్యారు. గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించి దానికి,పోటీతత్వాన్నిపెంచడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఈ పథకం యొక్క ఉపయోగాలను ఆయన నొక్కి చెప్పారు. అన్ని రాష్ట్రాల్లో దీన్ని ఒక ఉద్యమంలా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.దీన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల భాగస్వామ్యంతో పాటు,విద్యుత్ వినియోగదారుల అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో మాత్రమే ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మెరుగుపడటంతోపాటు పర్యావరణ పరిరక్షణకుచేయూతనిచ్చినట్లవుతుందని అన్నారు. దేశంలో 2030 నాటికి ఒక బిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గించడమే కాకుండా,2070 నాటికి నికర సున్నా ఉద్గారాలను సాధించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో అందునా మరీ ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఈ జాతీయ లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇంధన సామర్థ్య చర్యలను పెద్ద ఎత్తున చేపట్టి నిర్దిష్ట కార్యాచరణతో అమలు చేస్తే ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో మాత్రమే 20 శాతం కార్బన్ ఉద్గారాలను తగ్గించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉజాలా, ఇమొబిలిటీ వంటి వివిధ విద్యుత్ పొదుపు కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని చెప్పారు.మరీ ముఖ్యంగా ఈ కార్యక్రమాలు పర్యావరణ, ఆర్థిక స్థిరత్వానికి రాష్ట్రం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయని వెల్లడించారు. మరీ ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన మూసీ నది ప్రక్షాళనలో ఇది మరింతగా దోహదపడుతుందన్నారు. విద్యుత్ మంత్రిత్వ శాఖ 2015 నుండి గృహాలకు ఈ పథకం కింద ఎస్ఈడీ బల్బులను అందించడం ద్వారా దాదాపు రూ.20 వేల కోట్లకు పైగా విద్యుత్ బిల్లులను ఆదా జరిగినట్లు వివరించారు. దీర్ఘకాలిక పర్యావరణ స్థిరత్వాన్ని నిర్ధారించే కార్యక్రమాలకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థతో సహా అన్ని ఎసీఏలు ఎనర్జీ ఎఫిషియెన్సీ కార్యక్రమాల అమలును తీవ్రతరం చేయాలని సూచించారు. ప్రభుత్వ,ప్రజా భవనాలలో ఇంధన సామర్థ్య చర్యలు అమలులో మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఉత్తరప్రదేశ్,రాజస్థాన్,ఒడిశాలతో పాటు తెలంగాణ రాష్ట్రం ఆగ్రస్థానంలో ఉందని తెలిపారు.

## బాబోయ్.. అమెరికాలో భారతీయుడి దారుణ హత్య




**హైదరాబాద్,సెప్టెంబర్10:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పదవీ స్వీకారం చేసిన రోజున నుంచి విదేశీయులకు చుక్కలు చూపిస్తున్నారు. అధిక సుంకాలను విధిస్తూ, ప్రపంచ దేశాల మధ్య చిచ్చురేపుతున్నారు. ఇక వలసవాదులపై ఉక్కుపాదాన్ని మోపుతున్నారు. కఠిన వీసా నిబంధనలతో భారతీయుల రాకను అడ్డుకుంటున్నారు.దీంతో భారత్‌అమెరికా ప్రజల మధ్య విద్వేషాలను ట్రంప్ రేకెత్తిస్తున్నారు.నిన్నట్రంప్ అత్యంత సన్నిహితుడు చార్లీ కిర్క్ దుండగులు తుపాకితో దారుణంగా,హతమార్చారు. ఈయన వారం రోజుల ముందు భారతీయుల రాకను అడ్డుకోవాలని, అందుకు వారికి వీసాలు ఇవ్వరాదని నినాదాలతో హోరెత్తించారు.అమెరికాలో,భారతీయుల వల్లే ఉద్యోగాలు రావడం లేదని వాపోయారు. దీంతో భారతీయులపై అమెరికా పౌరులు ద్వేషాన్ని పెంచుకుంటున్నారు. తాజాగా ఓ వ్యక్తిని అతని సహోద్యోగి కత్తితో తల నరికేయడం కలకలం రేపింది.భారత సంతతి కి చెందిన వ్యక్తులుఅకాల మరణాలకు గురికావడం తీవ్రవేదనను మిగుల్చుతున్నది.డాలస్ నగరంలో ఓ మోటల్లో మేనేజర్ గా పనిచేస్తున్న చంద్రమోళి నాగమల్లయ్య(50) అతని సహోద్యోగే కత్తితో తల నరికేయడం కలకలం రేపింది.స్వల్ప వివాదం హత్యకు దారితీసిన వైనంబుధవారం నాగమల్లయ్య, మార్టినేజ్ మధ్య ఓ విషయంపై వివాదం చెలరేగింది. మార్టినెజ్ మోటల్ లో గదిని శుభ్రం చేస్తున్నాడు. విరిగిపోయిన వాషింగ్ మెషీన్‌ను వాడొద్దని నాగమల్లయ్య చెప్పాడు. ఈ విషయాన్ని అతడు నేరుగా చెప్పకుండా మరో మహిళా ఉద్యోగితో చెప్పించాడు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఆయన మల్లయ్యతో వాగ్వాదానికి దిగాడు.అంతటితో ఆగకుండా ఆవేశంతో ఊగిపోతూ మార్టినెజ్ మల్లయ్యను కత్తితో పలుమార్లు పొడిచాడు. మలయ్య పారిపోయేందుకు ప్రయత్నించినా కూడా వెంటాడు మరి అతడి తల నరికేశాడు.ఆ తర్వాత తలను చెత్తకుప్పలో పడేశాడు. మల్లయ్య కుటుంబికులు మార్టినెజ్ను ఆపేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది.స్పందించిన భారత కాన్సులేట్ ఈ ఘటనపై భారత కాన్సులేట్ ఎక్స్ లో స్పందించింది. మల్లయ్య హత్య దిగ్భ్రాంతికి గురిచేసిందని, నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపింది.అంతేకాక బాధిత కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నామని,వారికి అన్నివిధాలా ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.ఈ సంఘటనతోఅమెరికాలో భారతీయుల భద్రతపై తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. నడిరోడ్డుపై తలను నరకడమే కాక,ఆ తలను తీసుకెళ్లి చెత్తకుప్పలో పడేయడం అత్యంత భయభ్రాంతులకు గురిచేసిన సంఘటన అని స్థానికులు పేర్కొంటున్నారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలకు ప్రభుత్వాన్నికోరుతున్నారు.



## గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజకుమారిని తప్పించిన ప్రభుత్వం

**మహబూబ్‌నగర్,సెప్టెంబర్11:** హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి పరిపాలనలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ రాజకుమారిని ఆ పదవి నుండి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఆమె స్థానంలో ప్రస్తుతం వైద్యవిద్య అదనపు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ వాణికి సూపరింటెండెంట్ పదవికి అదనపు బాధ్యతలు అప్పగించబడ్డాయి.ఈ మార్పు వెంటనే అమల్లోకి వచ్చినట్లు ఆరోగ్య శాఖ అధికారులు స్పష్టం చేశారు. డాక్టర్ రాజకుమారి పనితీరుపై గత కొంతకాలంగా విమర్శలు వినిపిస్తున్నాయి.ఆసుపత్రి పరిపాలనలో లోపాలు,రోగులకు తగిన సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం,సిబ్బంది సమన్వయం లోపించడం వంటి అంశాలపై పలువురు వైద్యులు మరియు ప్రజాప్రతినిధులు ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి ఈ విషయాలు తీసుకెళ్లడంతో ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా స్పందించినట్లు సమాచారం.క్రమశిక్షణా చర్యలో భాగమేనా? రాజకుమారి బదిలీని ప్రభుత్వం క్రమశిక్షణాత్మక చర్యల భాగంగానేపరిగణిస్తోంది. ఆసుపత్రి స్థాయిలో తరచూ వినిపిస్తున్న అసంతృప్తి, రోగుల సమస్యలపై స్పందనలో తడబాటు వంటి అంశాలు ఈ నిర్ణయానికి దారితీశాయని భావిస్తున్నారు. ప్రభుత్వ వర్గాలు మాత్రం ఇది కేవలం పరిపాలనా సంస్కరణలలో భాగమని చెబుతున్నాయి.ప్రభుత్వ లక్ష్యం–ఆసుపత్రుల పనితీరు మెరుగుదల ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును మెరుగుపరచడంలో సీఎం రేవంత్ సర్కార్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడమే కాకుండా,పరిపాలనలో పారదర్శకత, సమర్థత సాధించాలనే ఉద్దేశ్యంతో ఈ మార్పులు జరుగుతున్నాయి.గాంధీ ఆసుపత్రి రాష్ట్రంలోని అతిపెద్ద బహుళ వైద్య సేవల కేంద్రంగా ఉండటంతో ఇక్కడ జరిగే పరిపాలనా లోపాలు నేరుగా ప్రజలపై ప్రభావం చూపుతున్నాయి.అందుకే సర్కార్ ఈ మార్పును తక్షణమే అమలు చేసింది.కొత్త ఇన్‌ఛార్జ్‌గా డాక్టర్ వాణి డాక్టర్ వాణి ఇంతకుముందు వైద్య విద్య అదనపు డైరెక్టర్‌గా అనుభవం సంపాదించారు. పరిపాలనా అంశాల్లో ఆమెకు ఉన్న అనుభవం, క్రమశిక్షణ,కఠిన నిర్ణయాలు తీసుకునే తీరు ఈ బాధ్యతల కోసం ఆమెను సరైన ఎంపికగా మార్చాయి.ఆసుపత్రి సిబ్బంది మధ్యసమన్వయం తీసుకురావడంలో, రోగుల సదుపాయాల మెరుగుదలలో ఆమె కీలక పాత్ర పోషిస్తారని అధికార వర్గాలు నమ్ముతున్నాయి.



# రైల్వేలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల

**న్యూఢిల్లీ,సెప్టెంబర్12:**రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ దేశవ్యాప్తంగా వివిధ రైల్వేజోన్‌లలో పారా మెడికల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ ప్రకటన కిందమొత్తం 434ఖాళీలను భర్తీచేయనున్నారు.వీటిలో నర్సింగ్ సూపరింటెండెంట్,డయాలసిస్ టెక్నీషియన్,హెల్త్ అండ్ మలేరియా ఇన్‌స్పెక్టర్ గ్రేడ్2, ఫార్మసిస్ట్, ఈసీజీ టెక్నీషియన్ వంటి పోస్టులు ఉన్నాయి. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 18,2025 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.2025 పోస్టుల వివరాలు,అర్హతలు ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీచేయనున్న పోస్టులుమరియు వాటికి అవసరమైన అర్హతలు క్రింది విధంగా ఉన్నాయి: పోస్టుల వివరాలు:లాబోరేటరీ టెక్నీషియన్ గ్రేడ్ 2:12 నర్సింగ్ సూపరింటెండెంట్: 272 డయాలసిస్ టెక్నీషియన్:04 హెల్త్‌మలేరియాఇన్‌స్పెక్టర్‌గ్రేడ్ 2:33 ఫార్మసిస్ట్(ఎంట్రీగ్రేడ్):105రేడియోగ్రాఫర్ ఎక్స్ రే టెక్నీషియన్:04ఈసీజీటెక్నీషియన్:04విద్యార్హతలు, వయస్సు: అభ్యర్థులు పోస్టులను బట్టి సంబంధిత విభాగంలో బీఎస్సీ నర్సింగ్,డిప్లొమా,10+2,ఫార్మసీ,రేడియోగ్రఫీ లో డిప్లొమా, డిగ్రీ లేదా డీఎంఎల్‌టీలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి.వయోపరిమితి 2026 జనవరి 1 నాటికి నర్సింగ్ సూపరింటెండెంట్‌కు 2040 ఏళ్లు, ఇతర పోస్టులకు 1835 ఏళ్ల మధ్య ఉండాలి.ఎంపిక ప్రక్రియ, జీతాలుఎంపిక ప్రక్రియకంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష మరియు డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా ఉంటుంది. దరఖాస్తురుసుము జనరల్,ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.500కాగా,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ,పీడబ్ల్యూబీడీ,మహిళా అభ్యర్థులకు రూ.250 గా నిర్ణయించారు.ఎంపికైన అభ్యర్థులకు పోస్టుల వారీగా జీతాలు ఈ విధంగా ఉంటాయి:నర్సింగ్ సూపరింటెండెంట్: నెలకు రూ.44,900 డయాలసిస్ టెక్నీషియన్, హెల్త్ మలేరియా ఇన్‌స్పెక్టర్: నెలకు రూ.35,400 ఫార్మసిస్ట్, రేడియోగ్రాఫర్: నెలకు రూ.29,200 ఈసీజీ టెక్నీషియన్: నెలకు రూ.25,500 లాబోరేటరీ టెక్నీషియన్: నెలకు రూ.21,700.



# మ్యాన్ హోల్ పడ్డ చిన్నారి..ఆపై ఏమైంది

**హైదరాబాద్,సెప్టెంబర్12:** మ్యాన్ హోల్ ఎంత ప్రమాదకరమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రత్యేకంగా వర్షాలు కురిసినప్పుడు రోడ్లపై నీరు ప్రవహిస్తూ, మ్యా హోల్ మూతలు తెరచుకుంటాయి.ఇలాంటప్పుడు అక్కడ మ్యాన్‌హోల్ ఉందనే విషయంతెలియక కాలుపెడితే ఇకప్రాణాలు పోవడమే. ఇలాంటి ప్రమాదాలు ఇప్పటికే ఎన్నో జరిగాయి. సరే వర్షాలు వచ్చినప్పుడు అంటే రోడ్లపై వచ్చే వరదనీటికీ అవి కనిపించవు,మరి మరమ్మతుల పేరుతో మ్యాన్ హోల్‌ను తెరచినప్పుడువాటిపై మూతపెట్టకుండా అలాగే వదిలేస్తే ఈ తప్పు ఎవరిదని చెప్పాలి.మూతలేని ఓ మ్యాన్ హోల్ తెరచి ఉంచి, దానిపై ఎలాంటి హెచ్చరికలు లేకపోతే ప్రమాదంచోటుచేసుకుంటే ఎవరిని నిందించాలి?ఇదంతా ఎందుకు చెబుతున్నారని అనుకుంటున్నారా? ఓ చిన్నారి తెరచి ఉన్న మ్యాన్ హోల్ లో పడింది.ఆ తర్వాత ఏం జరిగిందో మీరే చదవండి.ఓపెన్ డ్రెయిన్ లో పడ్డ చిన్నారి యాకుతురాలోని పాతబస్తీలో ఓపెన్ డ్రెయిన్లో ఓచిన్నారి పడిపోయింది.అదృష్టవశాత్తు అప్రమత్తం అయిన తల్లి తన బిడ్డను బయటకుతీసి,కాపాడుకుంది.పూడికతీత పనులు చేపట్టి పనిపూర్తి చేసుకున్న సిబ్బంది ఓపెన్ డ్రెయన్ మూత పెట్టకుండా వెళ్లిపోయారు. ఇద్దరు చిన్నారులను స్కూలు నుంచితీసుకొస్తున్న ఓమహిళ ఒకపాప చేయి పట్టుకునినడుస్తుండగా మరో పాప ముందు నడుస్తున్నది. ఆ చిన్నారి తనముందు ఉన్నఓపెన్ డ్రెయిన్ను చూసు కోలేదు.దీంతో ఆ బాలిక అందులో పడిపోయింది. వెనుకే వస్తున్న తల్లి వెంటనే అప్రమత్తమై తన చిన్నారిని గుంతలో నుండివెలికితీసింది.ఇంతలో ఇద్దరు మగవారు అక్కడికి చేరుకుని,అందుల్లో ఉన్న హెచ్చరిక జెండాను సరిగ్గా నిలబెట్టి వెళ్లారు. ఇదంతా సీసీ ఫుటేజ్లో రికార్డయింది. ఈ వీడియో వైరల్ గా మారింది. మ్యాన్ హోల్ మూత తీసింది మేంకాదని జలమండలిసిబ్బందే అంటూ ఒకరిపై ఒకరునిందించు కోవడంరుపు.

# మంచు మనోజ్ తేజ సజ్జను మించిపోయాడు, నెటిజన్లు అంటున్నారు

**టాలీవుడ్,సెప్టెంబర్12:** కార్తీక్ గట్టంనేని ప్రాజెక్ట్ మిరై, తేజ సజ్జ హీరోగా,మన్చు మనోజ్,రితికా నాయక్ ప్రధాన పాత్రలతో తెరకెక్కిన ఫాంటసీ చిత్రం, ఈనాటి రిలీజ్ తర్వాత సోషల్ మీడియా లో చర్చనీయాంశమైంది.ప్రత్యేకంగా మనోజ్ విల్లన్ పాత్ర ప్రదర్శనకి చాలా మంది అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఫ్యాన్స్ అభిప్రాయం ప్రకారం,ఆయన ఈ పాత్ర ద్వారా విలన్ అయినా నిజమైన హీరో కావచ్చని చూపించారు.మిరై ట్విట్టర్ సమీక్ష: మంచు మనోజ్ తేజ సజ్జను మించిపోయాడు, నెటిజన్లు అంటున్నారు "విల్లెన్స్ నిజమైన హీరోలు కావచ్చని సినిమా చూపిస్తోంది.మిరై కథా నేపథ్యం:ఒక యువ యోధుడు, మానవుని దేవతగా మార్చగల 9 పవిత్ర శాస్త్రాలు పని తీసుకున్నాడు. ఈ చిత్రం కరుణ, నైతికత, ద్వేషం,ఆగ్రహం,ఆలోచనల వంటి మానవ విలువలను ప్రదర్శిస్తుంది.శుక్రవారం విడుదలైన ఈ సినిమా పై శ్రీలో ఫ్యాన్స్ నుండి ఫీడ్బ్యాక్ అందుతున్నాయి.ఒక ఫ్యాన్ మాట్లాడుతూ,ప్రతి సన్నివేశంలో మనోజ్ ఆన్న ప్రెజెన్స్ ఇంతెన్స్ గా ఉంది.డైలాగ్ డెలివరీ, భావాలు సరైనవి.ఖచ్చితంగా ఆయన అత్యుత్తమ ప్రదర్శన చూపిస్తోంది"




అని చెప్పాడు. మరొకరు,ప్రతి ఫ్రేమ్ లో మనోజ్ ఆన్న–మాస్+ఎమోషన్ కాంబో" అని ట్వీట్ చేశారు.మిరై సినిమాకి సంబంధించి:తేజ తదుపరి చిత్రం, 2023 లో సంక్రాంతి సందర్భంగా విడుదలైన ..295 కోట్ల బ్లాక్‌బస్టర్ తరువాతి సినిమా.మిరైని కార్తీక్ గట్టంనేని దర్శకత్వం వహించారు, విశ్వప్రసాద్ మరియు కృతీ ప్రసాద్ తరఫున నిర్మించారు. జాగపతి బాబు, శ్రియా సరాన్, జయరామ్ ఇతర ముఖ్య పాత్రల్లో ఉన్నారు. సినిమా 12 సెప్టెంబర్ 2025 విడుదల కాబోతోంది.లో సక్సెస్ వచ్చిన తర్వాత తేజ తదుపరి చిత్రంపై కూడా భారీ అంచనాలు ఉన్నాయి.

# సోషల్ మీడియాకు గుడ్ బై చెప్పిన అనుష్క

**టాలీవుడ్,సెప్టెంబర్12:**ప్రముఖ నటి అనుష్క శెట్టి తన అభిమానులను ఆశ్చర్యపరిచే నిర్ణయం తీసుకున్నారు. కొంతకాలం పాటు సోషల్ మీడియా నుంచి దూరంగా ఉండాలని ఆమె వెల్లడించారు. ఈ విషయాన్ని చెబుతూ అనుష్క తన చేతిరాతలో రాసిన ఒక నోట్‌ను సోషల్ మీడియా అకౌంట్లలో పంచుకున్నారు. ఆ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.బ్లూ లైట్ నుంచి క్యాండిల్ లైట్‌కి.ఆమె రాసిన నోట్‌లో,బ్లూ లైట్ నుంచి క్యాండిల్ లైట్‌కు మారుతున్నాను. స్క్రోలింగ్‌కు అతీతంగా ఉన్న నిజమైన ప్రపంచంతో మళ్లీ కనెక్ట్ కావడానికి కొంత విరామం తీసుకుంటున్నాను"అని పేర్కొన్నారు.అభిమానులకు ఎల్లప్పుడూ చిరునవ్వుతో ఉండాలని సందేశమిచ్చిన ఆమె, త్వరలోనే మరిన్ని కథలతో తిరిగి వస్తానని తెలిపారు.ఘాటి సినిమా తరువాత ఇటీవల అనుష్క నటించిన ఘాటి సినిమా సెప్టెంబర్ 5న విడుదలైన విషయం తెలిసిందే.విక్రమ్ ప్రభుతో కలిసి నటించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు మిశ్రమ స్పందన లభించింది. అయితే అనుష్క నటనకు మాత్రం విశేషమైన ప్రశంసలు వచ్చాయి.సినిమా ప్రమోషన్లలో చురుకుగా పాల్గొన్న ఆమె, విడుదలైన కొద్దిరోజుల్లోనే సోషల్ మీడియాకు విరామం ప్రకటించడం గమనార్హం.కొత్త ప్రాజెక్టులపై ఆసక్తి ఘాటి ప్రమోషన్లలో మాట్లాడుతూ అనుష్క పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.



ఇండస్ట్రీలో 20ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా,పూర్తి స్థాయి నెగెటివ్ పాత్రలో నటించాలని తన కోరికను వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొత్త కథలు వింటున్నానని,మంచి ప్రాజెక్టులు రాబోతున్నాయని చెప్పారు.తన తొలి మలయాళ సినిమాసహా,త్వరలోనే కొత్త తెలుగు సినిమా ప్రకటన ఉంటుందని వెల్లడించారు.

# భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై తీవ్ర వివాదం




**న్యూఢిల్లీ,సెప్టెంబర్11:** ఆసియా కప్ 2025లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్‌పై దేశవ్యాప్తంగా చర్చ చెలరేగింది. ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్న దేశంతో క్రీడలు ఆడకూడదంటూ అనేక వర్గాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి.ఈ వివాదానికి ఐపీఎల్ జట్టు పంజాబ్ కింగ్స్ కూడా తనదైన రీతిలో జోడైంది. సోషల్ మీడియాలో షేర్ చేసిన గ్రాఫిక్‌లో"భారత్ తదుపరి మ్యాచ్" అని రాసి,ప్రత్యర్థి జట్టు పేరును ఉద్దేశపూర్వకంగా ఖాళీగా వదిలేశారు.ఈపోస్ట్ క్షణాల్లో వైరల్‌కావడంతో,నెటిజన్ల నుంచి విపరీతమైన కామెంట్లు వెల్లువెత్తాయి.వివాదం పెరగడంతో,పంజాబ్‌కింగ్స్ తమఎక్స్ ఖాతా కామెంట్స్ సెక్షన్‌ను నిలిపివేయాల్సి వచ్చింది.2025 సుప్రీంకోర్టులో పిటిషన్,కానీ విచారణ నిరాకరణఇక మరోవైపు, ఈ మ్యాచ్‌ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కొందరు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.సరిహద్దుల్లో సైనికులు ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోతుంటే,ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్న దేశంతో క్రికెట్ ఆడటం తగదు" అని పిటిషనర్లు వాదించారు.మ్యాచ్ జరుగడం వల్ల ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల భావాలు దెబ్బతింటాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అయినప్పటికీ, సుప్రీంకోర్టు అత్యవసర విచారణకు నిరాకరించడంతో మ్యాచ్ షెడ్యూల్ ప్రకారం జరగనుంది.

# నాకు ఇష్టమైన హీరో ప్రభాస్ : తిలక్ వర్మ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్12:**భారత క్రికెట్‌లో కొత్త తరం ఆటగాళ్లలో అగ్రగామిగా నిలుస్తున్న యువ ఆటగాడు తిలక్ వర్మ.హైదరాబాద్ క్రికెట్ వేదిక నుంచి వెలుగులోకి వచ్చిన ఈ ప్రతిభావంతుడు, తన ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యాలతో ఇప్పటికే కోట్లాది అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. చిన్నతనం నుంచే క్రికెట్‌పై మక్కువతో ముందుకు సాగిన తిలక్, రంజీ ట్రోఫీ నుంచి ఐపీఎల్ వరకు ప్రతి దశలోనూ తనదైన శైలి చూపించాడు. ముఖ్యంగా ముంబై ఇండియన్స్ తరపున ఆడిన ప్రదర్శన ఆయన కెరీర్‌కు గట్టి బలాన్నిచ్చింది.ఐపీఎల్‌లో చెలరేగిన బ్యాటింగ్, ఆత్మవిశ్వాసపూరిత ఇన్నింగ్స్ కారణంగానే ఆయన టీమిండియాలో ఎంపిక అయ్యారు. తక్కువ సమయంలోనే టీ20, వన్డే ఫార్మాట్లలో జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ, ప్రతి మ్యాచ్‌లో తన సత్తా చాటుతున్నారు. క్రికెట్ మైదానంలో శక్తివంతమైన షాట్లు, స్మార్ట్ డిఫెన్స్, ఆయనను భవిష్యత్తులో టీమిండియాకు స్థిరమైన ఆటగాడిగా నిలబెట్టనున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తిలక్ వర్మ తన ఇష్టమైన హీరో ఎవరో అడిగితే, ఏమాత్రం ఆలోచించకుండా "పాన్ ఇండియా స్టార్ ప్రభాస్"అని సమాధానమిచ్చారు. ఆయన చెప్పిన ఈ మాటలు వెంటనే వార్తల్లో నిలిచాయి. ఎందుకంటే క్రికెట్ మైదానంలో తన ప్రతిభతో సంచలనంగా మారిన తిలక్, సినిమాల రంగంలో కూడా ప్రభాస్‌ను అభిమానిస్తున్నాడని చెప్పడం అభిమానులకు ఆసక్తికరంగా అనిపించింది. ప్రభాస్ సినిమాలు తనను ఎంతో ఉత్సాహపరుస్తాయని,ఆయన డెడికేషన్ తనకు ప్రేరణగా ఉంటుందని తిలక్ ప్రత్యేకంగా పేర్కొన్నారు.ముంబై ఇండియన్స్ జట్టులోకి వచ్చిన తిలక్ వర్మ తిలక్ వర్మ కేవలం 21 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టి తన సత్తా చాటాడు.ఐపీఎల్: 2022లో ముంబై ఇండియన్స్ జట్టులోకి వచ్చిన తిలక్ వర్మ,తన అద్భుతమైన బ్యాటింగ్‌తో జట్టులో కీలక



ఆటగాడిగా మారాడు. డెబ్యూ సీజన్‌లోనే 397 పరుగులు చేసి అందరినీ ఆకట్టుకున్నాడు.అంతర్జాతీయ అరంగేట్రం: ఐపీఎల్‌లో మంచి ప్రదర్శన కారణంగా 2023లో వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో భారత జట్టులోకి ఎంపికయ్యాడు. టీ20లలో అరంగేట్రం చేసిన మొదటి మ్యాచ్‌లోనే 39 పరుగులు చేసి తన సత్తా చాటాడు.ఆ తర్వాత ఆసియా కప్, వన్డే వరల్డ్ కప్ జట్టులో కూడా చోటు సంపాదించాడు.ఆట శైలి: ఆత్మవిశ్వాసంతో కూడిన బ్యాటింగ్, ఒత్తిడిని తట్టుకునే సామర్థం తిలక్ వర్మ బలం. భవిష్యత్తులో భారత క్రికెట్‌కు ఒక పెద్ద అసెట్‌గా మారే అవకాశాలున్నాయని క్రీడా పండితులు అంచనా వేస్తున్నారు.క్రికెట్ స్టార్‌గా ఎదుగుతున్న ఈ యంగ్ టాలెంట్ ప్రభాస్ అభిమాని కావడం సినీ,క్రీడా రంగాల అభిమానులను ఆకట్టుకుంది.అంతేకాదు ఎప్పుడైతే తిలక్ వర్మ తాను ప్రభాస్ ఫ్యాన్ అని చెప్పాడో అప్పుడే సగం ప్రభాస్ ఫ్యాన్ బేస్ తిలక్ వర్మకు ఒకరకంగా ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసింది.

# మొదటి వారం బయటకు వచ్చేది ఎవరంటే?


**విజయవాడ,సెప్టెంబర్11:** బిగ్ బాస్ సీజన్ 9 లో హౌస్ మొత్తం హంగామా ఆపడం లేదు. నాలుగో రోజు కాస్త ఎక్కువగానే రచ్చ సాగింది. ఈసారి ప్రత్యేకంగా కామనర్స్, సెలబ్రెటీలు అనే విభజన చేసారు. సాధారణంగా ప్రతి సీజన్‌లో సెలబ్రెటీలు ఎక్కువగా హైలైట్ అవుతుంటారు. కానీ ఈ సారి మాత్రం దానికి విరుద్ధంగా సామాన్యులు మోజు చూపిస్తున్నారు. వీరు హౌస్‌లోకి అడుగుపెట్టిన మొదటి రోజు నుంచే గేమ్ మోడ్‌లోకి వెళ్ళారు. ఇక బిగ్ బాస్ ఈ సారి కొత్త కాన్సెప్ట్‌తో వస్తూ సామాన్యులను హౌస్ ఓనర్లుగా, సెలబ్రెటీలు టెనెంట్స్‌గా చూపించాడు. దాంతో గేమ్‌లోనే కాకుండా, బంధాలు, మాటల తీరులో కూడా తేడా కనపడుతోంది. సాధారణంగా అభిమానులు కామనర్స్ పట్ల ఎక్కువ సానుభూతి చూపించే అవకాశం ఉంటుంది. కానీ ఈ సీజన్‌లో వాళ్లు తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రవర్తన వేరే లెవెల్‌లోకి తీసుకెళ్ళాయి.వీరిలో ఒకరు హౌస్ నుంచి మొదటి వారం బయటకు కాగా మరో రెండు రోజుల్లో ఈవారం పూర్తి కానుంది. దాంతో హౌస్ నుంచి మొదటి వారం ఎవరు ఎలిమినేట్ అవుతారని ప్రేక్షకులంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఈసారి మొదటి వారమే ఎలిమినేట్ అయ్యే అవకాశం చాలా మందికి ఉంది. కాగా ఈ వారం నామినేట్ అయిన వారికి ఓటింగ్స్ మాత్రం ఊహించని విధంగా వస్తున్నాయి.ఈ వారం నామినేషన్స్‌లో ఉన్నది శ్రేష్ఠ వర్మ, ఫ్లోరా షైనీ,రీతూ చౌదరి,సంజనా గల్రానీ, తనూజా గౌడ, సుమన్ శెట్టి, రాము రాథోడ్, డీమన్ పవన్, ఇమ్మానుయేల్.వీరిలో ఒకరు హౌస్ నుంచి మొదటి వారం బయటకు వెళ్లనున్నారు. అయితే అందరూ సుమన్ శెట్టి హౌస్ నుంచి బయటకు వెళ్లే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి అని అనుకున్నారు. ఆయన మొదటి రోజు నుంచి చాలా సైలెంట్ గా ఉంటున్నారు. ఎక్కడా పెద్దగా కనిపించడం లేదు. దాంతో ఆయనే ఈసారి ఎలిమినేట్ అయ్యేది అని అంతా భావించారు. కానీ ఇక్కడే ట్విస్ట్ ఉంది.ఓటింగ్ లో సుమన్ శెట్టి




టాప్‌ఊహించని విధంగా సుమన్ శెట్టికి ప్రేక్షకులనుంచి మద్దతు వస్తుంది. ఓటింగ్ లో ఆయన టాప్ ఉన్నారు. ఓటింగ్ ప్రకారం చూసుకుంటే సుమన్ శెట్టి ఈ వారం హౌస్ నుంచి బయటకు వెళ్లారు. అలాగే సీరియల్ బ్యూటీ తనూజా గౌడ కూడా ఓటింగ్ లో టాప్ ఉంది. అలాగే ఇమ్మానుయేల్ కూడా ఓటింగ్ లో దూసుకుపోతున్నాడు.మనోడికి కూడా బాగానే సపోర్ట్ చేస్తున్నాడు ఆడియన్స్. డిమాన్ పవన్,సంజన,రాము రాథోడ్ కు కూడా ఒకే ఓటింగ్ పర్లేదు ఎలిమినేషన్ నుంచి తప్పించుకునే ఛాన్స్ ఉంది.అయితే ఊహించని విధంగా రీతూ చౌదరికి తక్కువ ఓట్లు పడుతున్నాయి. ఆమె కంటే ఫ్లోరా షైనీ,శ్రేష్ఠ వర్మకు తక్కువ ఓట్లు పడుతున్నాయి.చూడబోతే ఫ్లోరాషైనీ,శ్రేష్ఠవర్మ ఇద్దరిలో ఒకరుహౌస్‌నుంచి బయటకు వచ్చేలా ఉన్నారు.తన పరువుకు భంగం కలిగించారని ఆరోపిస్తూ పరువు నష్టం దావా వేశారు.కోర్టులో పిటిషన్ల పరాజయం ఈ కేసును కొట్టివేయాలని కంగనా మొదట హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ ఆమెకు నిరాశే ఎదురైంది. దీంతో ఆమె సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# ఓటీటీలోకి పరదా మూవీ

**టాలీవుడ్,సెప్టెంబర్12:** సినీరంగంలో బిజీ హీరోయిన్‌గా గుర్తింపు పొందిన మలయాళ భామ అనుపమపరమేశ్వరన్ ప్రస్తుతం వరుసప్రాజెక్టులతో ముందుకు సాగుతున్నారు.ఈ ఏడాది ఆమె నాలుగు సినిమాలతో ప్రేక్షకులను పలకరించడం విశేషం.తాజాగా ఆమెనటించిన రెండుసినిమాలు ఒకేసారి థియేటర్లలో,అలాగే ఓటీటీలో విడుదల కావడంతో అభిమానుల్లో చర్చ నీయాంశమైంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సరసన అనుపమ నటించిన కిష్కింధపురి చిత్రం ఈరోజుశుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది.మంచిఅంచనాలు మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా మాస్ అండ్ క్లాస్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనేఆశలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు,గతంలో థియేటర్లలో పెద్దగా కలెక్షన్లు సాధించ లేకపోయినపరదా మూవీఅనుకోకుండా డిజిటల్‌ప్లాట్‌ఫార్మ్‌లోకి వచ్చేసింది.పరదా సినిమా అమెజాన్ ప్రైమ్ వేదికగా అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వంలో రూపొందిన చిత్రం పరదా.ఇందులో దర్శన రాజేంద్రన్, సంగీత,రాగ్ మయూర్ కీలకపాత్రల్లోనటించారు. ఆగస్టు 22న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ఆశించినస్థాయిలో ఆకట్టుకో లేకపోయింది.బాక్సాఫీస్‌దగ్గర మినిమమ్ ఓపెనింగ్స్ కూడా రాబట్టలేక




పోయింది.పరదా సినిమా అమెజాన్ ప్రైమ్‌వేదిక గాస్ట్రీమింగ్ అవుతోంది.ఎలాంటి అనౌన్స్ మెంట్ లేకుండా సైలెంట్‌గా డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లోకి వచ్చేసింది. తెలుగుతో పాటుగా మలయాళంలో ఇది అందుబాటులో ఉంది.థియేట్రికల్ రిలీజ్ చేయబడిన 3వారాల్లోనే ఈ సినిమా ఓటీటీలోకి రావడంగమనార్హం.ఓవైపు థియేటర్లలో అనుపమ కిష్కింధపురి సినిమా పాజిటివ్‌టాక్ తో నడుస్తుంటే,మరోవైపు పరదా చిత్రం ఓటీటీలో చేస్తోంది.

# గ్యాప్ తీసుకోలేదు .. వచ్చింది.. సెకండ్ ఇన్నింగ్స్ తో మొదలుపెడతా : సంయుక్త

**టాలీవుడ్,సెప్టెంబర్11:** మలయాళ భామ సంయుక్త మీనన్ టాలీవుడ్‌లో తనదైన గుర్తింపు తెచ్చుకున్ననటి.భీమ్లానాయక్,బింబిసార,సార్,విరూపాక్ష వంటి వరుస హిట్ సినిమాలతో ఆమెకు లక్కీ హీరోయిన్'అనే ట్యాగ్ కూడా వచ్చింది.అయితే,గత కొంతకాలంగా వెండితెరపై కనిపించకపోవడంతో అభిమానులు ఆమె గైర్హాజరీపై అనేక ప్రశ్నలు వేసుకున్నారు. ఈ నేపథ్యంలో సంయుక్త తన గ్యాప్ గురించి క్లారిటీ ఇచ్చారు.తాను కావాలని విరామం తీసుకోలేదని,ఒప్పుకున్న ప్రాజెక్టులు పూర్తి కావడంలో ఆలస్యం కావడంతోనే ఈ గ్యాప్ వచ్చిందని ఆమెసన్నిహితవర్గాలుచెబుతున్నాయి. ఇక ఇప్పుడు సంయుక్త మళ్లీ పెద్ద ఎత్తున సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈఏడాది డిసెంబర్ నుంచి ఆమె రీఎంట్రీ జరగబోతోంది.నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా తెరకెక్కుతున్న అఖండ 2లో సంయుక్త కీలక పాత్ర పోషిస్తున్నారు.ఇప్పటికే బాలకృష్ణ ఈసినిమా డిసెంబర్‌లో విడుదలయ్యేఅవకాశముందని సంకేతాలు ఇచ్చారు.దీంతో సంయుక్త తిరిగి ఎంట్రీగ్రాండ్‌గా ఉండబోతోందనిచెప్పొచ్చు. స్వయంభులోనూ సంయుక్త ముఖ్యమైన పాత్ర అంతేకాదు, వచ్చే సంక్రాంతి పండుగ కోసం సిద్ధమవుతున్న మరో రొమాంటిక్ ఎంటర్టైనర్ "నారీనారీ నడుమ మురార్థిలోనూ ఆమె నటిసున్నారు.ఈసినిమాతో యువతను ఆకట్టుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు.ఇకపోతే, యంగ్ హీరో నిఖిల్ నటిస్తున్న పౌరాణిక నేపథ్య చిత్రమైన స్వయంభులోనూ సంయుక్త ముఖ్యమైన పాత్ర చేస్తున్నారు.అలానే బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ హైందవలో కూడా ఆమె కనిపించనున్నారు.ఈ రెండు చిత్రాల ద్వారా సంయుక్త భిన్నమైన



రోల్స్‌లో ప్రేక్షకులను అలరించనున్నారు.ఇవే కాకుండా,టాలీవుడ్‌టాప్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఓ క్రేజీ ప్రాజెక్ట్‌లో కూడా ఆమె నటించబోతున్నారని సమాచారం.ఈ సినిమాలో విజయ్ సేతుపతి కీలక పాత్రలో కనిపించనున్నారు.ఇతర భాషల్లోనూ సంయుక్త తనహవా ఒక్క టాలీవుడ్ లోనే కాకుండా ఇతర భాషల్లోనూ సంయుక్త తన హవాను కొనసాగించనున్నారు.బాలీవుడ్‌లో మహారాజి క్వీన్ ఆఫ్ క్వీన్స్ చిత్రంతో అరంగేట్రం చేస్తున్నారు.అలాగే,మలయాళంలోచాలాకాలంగా నిర్మాణంలో ఉన్న మోహన్‌లాల్‌జీతూ జోసెఫ్ కాంబినేషన్‌లోని రామ్ చిత్రం కూడా వచ్చే ఏడాదే విడుదల కానుంది.ఇక లోకేశ్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా రాబోతున్న బెంజ్ అనే మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులోనూ ఆమె భాగమయ్యారు. ఈ సినిమాలన్నీ 2026 నాటికి విడుదల కానుండటంతో, రాబోయే రోజుల్లో సంయుక్త కెరీర్ మరో స్థాయిలో ఉండనుందని స్పష్టమవుతోంది.


# హాంగ్ కాంగ్ పై బంగ్లాదేశ్ ఘన విజయం

**హాంగ్‌కాంగ్,సెప్టెంబర్12:**ఆసియా కప్ 2025 సూపర్ టోర్నీలో బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచ్‌లోనే ఘనవిజయం సాధించింది. గురువారం జరిగిన పోరులో హాంగ్‌కాంగ్ పై 8 వికెట్ల తేడాతోగెలిచి శుభారంభాన్ని నమోదుచేసుకుంది. ఈ విజయంతో బంగ్లాదేశ్ జట్టు టోర్నీకి మంచి ఆత్మవిశ్వాసాన్ని సంపాదించుకుంది. ముఖ్యంగా కెప్టెన్ లిటన్‌దాస్ ఆకట్టుకునే బ్యాటింగ్ ప్రదర్శన చేసిజట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ముందుగా టాస్ కోల్పోయిన హాంగ్‌కాంగ్ జట్టు బ్యాటింగ్‌కు ప్రయత్నించినప్పటికీ వారు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 143 పరుగులకే పరిమితమయ్యారు. కెప్టెన్ యసిమ్ ముర్తాజా కొంత ప్రతిఘటన కనబరిచాడు. కేవలం 19 బంతుల్లో 28 పరుగులు చేసి జట్టుకు ఊరటనిచ్చాడు. ఇందులో రెండు సిక్సులు, రెండు బౌండరీలు ఉన్నాయి.ప్రతి ఒక్కరూ రెండు వికెట్లు తీసి ఓపెనర్ జీషన్ అలీ కూడా కొంతసేపు క్రీజులో నిలిచి 34 బంతుల్లో 30 పరుగులు చేశాడు.నిజకత్ ఖాన్ మాత్రం మరింత సమర్థవంతంగా ఆడి 42 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.బంగ్లాదేశ్ బౌలర్లలో టస్కిన్ అహ్మద్, తంజీమ్ హసన్ షకీబ్, రిషద్ హుస్సేన్ అద్భుతంగా రాణించారు. వీరిలో ప్రతి ఒక్కరూ రెండు వికెట్లు తీసి హాంగ్‌కాంగ్ రన్‌ఫ్లోను అడ్డుకున్నారు. చివర్లో హాంగ్‌కాంగ్ బౌండరీలు కొట్టే ప్రయత్నం చేసినా,బంగ్లాదేశ్ బౌలర్లు కట్టుదిట్టమైన లైన్, లెంగ్త్‌తో వారిని కట్టడి చేశారు.2025 అనంతరం బంగ్లాదేశ్ 17.4 ఓవర్లలో 3 వికెట్లకు 144 పరుగులు చేసి గెలుపొందింది. లిటన్‌దాస్‌కు తోడుగా టౌహిడ్ హృదయ్(36 బంతుల్లో ఫోర్‌తో 35 నాటౌట్)



రాణించాడు. హాంగ్ కాంగ్ బౌలర్లలో అయుష్ శుక్లా, అతీక్ ఇక్బాల్ చెరో వికెట్ తీసారు. లక్ష్యచేధనలో బంగ్లాదేశ్ ఓపెనర్లు పర్వేజ్ హొస్సేన్(19), తంజిద్ హసన్(14) త్వరగానే ఔటైనా.. కెప్టెన్ లిటన్ దాస్, టౌహిడ్ హృదయ్ ఆచితూచి ఆడారు.టౌహిడ్ హృదయ్‌విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు 44 బంతుల్లో లిటన్ దాస్ హాఫ్ సెంచరీ పూర్తిచేసుకున్నాడు.విజయం ముంగిట లిటన్ దాస్ క్లీన్ బౌల్డ్ కావడంతో మూడో వికెట్‌కు నమోదైన 95పరుగుల భాగస్వామ్యానిక తెరపడింది.జాకెర్‌అలీ (0నాటౌట్)తోకలిసి టౌహిడ్‌హృదయ్‌విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిన హాంగ్ కాంగ్.. సూపర్4 రేసు నుంచి తప్పుకుంది. ఆ జట్టు శ్రీలంకతో ఆఖరి మ్యాచ్ ఆడాల్సి ఉంది. అద్భుతం జరిగితే తప్పా హాంగ్ కాంగ్ ముందడుగు వేసే అవకాశం లేదు.

# కంగనా రనౌత్‌కు సుప్రీమ్ కోర్ట్ కు దొరకని ఊరట



బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌కు సుప్రీంకోర్టులో ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన పరువు నష్టం కేసును రద్దు చేయాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం తిరస్కరించింది. ఈ సందర్భంగా ధర్మాసనం కంగనా తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "మీరు చేసింది కేవలం రీట్వీట్ మాత్రమే కాదు, దానికి మసాలా కూడా జోడించారు"అంటూ జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మోహతాలతో కూడిన ధర్మాసనం ఘాటుగా స్పందించింది.పరువు నష్టం కేసు వివరాలు 2020-21లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు నిర్వహించారు.ఈ నిరసనల్లో పాల్గొన్న 73 ఏళ్ల వృద్ధురాలు మహీందర్ కౌర్‌ను ఉద్దేశించి కంగనా రనౌత్ ఒక వివాదాస్పద ట్వీట్ చేశారు. షాహీన్‌బాగ్ నిరసనల్లో పాల్గొన్న బిల్కిస్ బానో, రైతు ఉద్యమంలో పాల్గొన్న మహీందర్ కౌర్ ఇద్దరూ ఒక్కటేనని పేర్కొన్న .